

# శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ

రిజిష్టర్ నెం.811/2011

**శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ 12వ వార్షికోత్సవం సందర్భంగా గురువారము 11 ఆగష్టు 2022 నాడు**

ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధులు, సామాజికవేత్త, పురాణ ప్రవచకులు, ఆయుర్వేద వైద్యులు, రంగస్థల, సినీ నటులు, పద్య, పౌరాణిక నటులు




## శ్రీ మల్యాల వియ్యరాజు, శ్రీమతి మల్యాల దత్తమ్మ "సాహిత్య" పురస్కారం-2021

ప్రఖ్యాత రచయిత, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు

## శ్రీ నాళేశ్వరం శంకరం, శ్రీమతి సుభద్ర దేవి









శ్రీ నాళేశ్వరం శంకరం గారు ప్రఖ్యాత రచయిత. 'చలంభావన' కు కన్వీనర్. తెలంగాణ రచయితల వేదికకు ఉపాధ్యక్షుడు, రచయితల వేదిక 'సోయి' పత్రికా సంపాదకులు, తెలంగాణ రచయితల సంఘం కు రాష్ట్ర అధ్యక్షులు. వీరు తొలిరోజుల్లో నాల్గయిదు కథలు రాసినా కవిత్వానికి, కవిత్వ విమర్శకే జీవితాన్ని అంకితం చేసుకున్నారు. ఈయన నిబద్ధకవి.

శ్రీ నాళేశ్వరం శంకరం గారు దాదాపు మూడు సంవత్సరాల పాటు వారం వారం 'మూసీ ముచ్చట్లు' శీర్షికను పత్రికలో నిర్వహించారు. వివిధ సాహిత్య, సామాజిక, సాంస్కృతిక ఉద్యమ వైతాళికుల ఇంటర్వ్యూలు చేసారు. ఒక మాస పత్రికలో 'అద్దంలో ఆకాశం' శీర్షికన సాహిత్య కాలమిస్టుగా శ్రమించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలంగాణ విశ్వ విద్యాలయం పి.హెచ్.డి. విద్యార్థులకు సూపర్‌వైజర్ గా పని చేస్తున్నారు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఎం.ఏ. విద్యార్థుల 'ఆధునిక కవిత్వం' లో వీరి కవిత, బి.ఏ. విద్యార్థుల సాహిత్య పాఠ్యాంశాలలో ఒక పాఠాంశ్యం దక్కుగా ఉంది.



నాళేశ్వరం శంకరం గారికి ప్రతిష్టాత్మకమైన ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ కవితా సంపుటం అవార్డు, సినారె అవార్డు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, సహృదయ సాహితీ, పులికంటి సత్కృతి అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం ధర్మనిధి పురస్కారం, అల్లూరి సీతారామరాజు సాహిత్య కళాపీఠం అవార్డు, శ్రీశ్రీ , కాళోజి స్మారక పురస్కారం, హరిదా సాహిత్య అవార్డు, జీవన సాఫల్య పురస్కారాలెన్నో వీరికి లభించాయి.



ఓ కవితా, ఓ కవితా అంటూ నన్ను కదతెర్చిన కవిత్వమే భావించే శ్రీ నాళేశ్వరం శంకరం గారి సంకల్పాలన్నీ నెరవేరాలని, ఆ భగవంతుడు వారికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రగాఢంగా కోరుకుంటూ, వారు సాహితీ రంగానికి చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ, శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ 11.08.2022 గురువారం నాడు **మల్యాల వియ్యరాజు, మల్యాల దత్తమ్మ 'సాహిత్య పురస్కారం'** ను సగర్వంగా అందిస్తోంది.

శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ
MIG 471, రోడ్ నెం. 3,
శ్రీ సాయి వెంకటరమణ నిలయం,
కె.పి.హెచ్.బి. కాలనీ, హైదరాబాదు - 500072.
E-mail : sridattaorg@gmail.com
Vasavadatta Ramana



కామరాజుగడ్డ రమణ
అధ్యక్షులు
9490164726

కె.వాసవదత్త రమణ
ప్రధాన కార్యదర్శి
9704444760



ఆచార్య దివాకర్ల వేంకటావధాని స్మారక

# ఉత్తమ అధ్యాపక పురస్కారం - 2022

స్వీకర్త



## డా॥ నాళేశ్వరం శంకరం

M.A., M.Phil., Ph.D.

## ప్రశంసాపత్రం

డా॥ నాళేశ్వరం శంకరం గారు!

ఊరు పేరునే ఇంటి పేరుగా మార్చుకొని నాళేశ్వరం గ్రామానికి పేరు తెచ్చి గ్రామ ప్రజలచేత 'బాల-శివుడు' గా పేరు గాంచారు.

'దూదిమేడ' కవితా సంపుటితో కీర్తి మేడలు కట్టుకొన్నారు. కవితే సర్వం కవిత్వమే అన్నంతగా కవిత్వాన్ని నమ్ముకొన్నారు. మీ కవిత్వం హిందీభాషలోకి అనువదింపబడటం, విశ్వవిద్యాలయాలలో మీ కవితలు పాఠ్యాంశాలుగా ఎంపిక చేయబడటం, 'దూదిమేడ' పై ఎం.ఫిల్. పరిశోధన గ్రంథం వెలువడటం కవిగా మీరు పొందుతున్న కీర్తికి నిదర్శనం. 'దళిత కథానిక : స్త్రీ చిత్రణ' చేసి M.Phil. డిగ్రీని, దళిత సాహిత్య చిత్రణ చేసి Ph.D. డిగ్రీని పొందటం మీ పరిశోధనా పటిమకు నిదర్శనం. Ph.D. డిగ్రీలు పొందటానికి పరిశోధక విద్యార్థులకు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారు. జాతీయ సదస్సుల్లో పాల్గొని పరిశోధక పత్రాలను సమర్పిస్తున్నారు.

'మూడీ ముచ్చట్లు' చెప్పి, 'అద్దంలో ఆకాశం' చూసి కాలమిస్టుగా పేరు పొందారు. 'ఇంటర్వ్యూ'లు చేస్తూ సాహితీవేత్తలను పాఠకుల హృదయాలకు సన్నిహితం చేస్తున్నారు. 'సోయి' పత్రికకు సంపాదకులుగా వ్యవహరించి రచయితలను ఒక వేదిక మీదికి తెచ్చారు. తెలంగాణ రచయితల వేదికకు ఉపాధ్యక్షునిగా, తెలంగాణ రచయితల సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా శ్రమిస్తుండటం సాహిత్యం పట్ల మీకు గల నిబద్ధతకు నిదర్శనం.

తెలుగు విశ్వవిద్యాలయంతో పాటు వివిధ సంస్థల నుండి అనేక పురస్కారాలను పొందినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందటం బోధనపట్ల మీకు గల శ్రద్ధకు నిదర్శనం.


విశేషమైన ప్రజ్ఞాపాటవాలతో ఇంటర్మీడియట్, డిగ్రీ, పి.జి. స్థాయిలో దశాబ్దాలుగా బోధన చేస్తూ విద్యార్థులను ఉత్తమ దేశపౌరులుగా తీర్చి దిద్దుతున్న మీ అసామాన్య కృషిని ప్రశంసిస్తూ ఆచార్య దివాకర్ల వేంకటావధాని స్మారక ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని 'పాల్కురికి పీఠం, హైదరాబాదు' మీకు సగౌరవంగా అందజేస్తుంది.

భూమయ్య 13/7.22

ఆచార్య అనుమాండ్ల భూమయ్య
పూర్వ ఉపకులపతి
అధ్యక్షులు - పాల్కురికి పీఠం, హైదరాబాద్.

హైదరాబాద్
13-07-2022
గురుపూర్ణిమ

REDMI NOTE 5 PRO





# ఎం.వి. నరేంద్ర స్వామి స్మారక A.B.H. అవార్డు - 2019

ప్రముఖ కవి, విమర్శకులు

## డా॥ నాళేశ్వరం శంకరం గారికి

నిజామాబాద్‌లో అరుణ బుక్ హౌజ్ సాహిత్యకారులకు నిలయం. రకరకాల సాహిత్య పత్రికలు, పుస్తకాలకు ఆలయం. దీని నిర్వహాకుడు ఎం.వి. నరేంద్ర స్వామి. ఎంతో మంది కవులకు అరుణ బుక్ హౌజ్ ఒక దిక్సూచి. వర్తమాన కవులకు ఆలంబన. మంచి సాహిత్యాన్ని ప్రేమించే నరేంద్ర స్వామి పేరు మీద ఈ సంవత్సరం ప్రసిద్ధ కవి, విమర్శకులు డా॥ నాళేశ్వరం శంకరం గారికి ఎం.వి. నరేంద్ర స్వామి స్మారక ఎ.బి.హెచ్. అవార్డు - 2019ను అందజేస్తున్నాము.

ప్రముఖ కవి, పరిశోధకులు, విమర్శకులు డా॥ నాళేశ్వరం శంకరం నిజామాబాద్ జిల్లాలోని ' నాళేశ్వరం ' గ్రామంలో జన్మించారు. శంకరం గారికి ఊరు పేరే ఇంటిపేరయింది. 'చలం సాహిత్యంలో స్త్రీ చిత్రణ' అనే అంశంపై సాధికారిక పరిశోధన చేశారు. వివిధ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో తెలుగు ఉపన్యాసకులుగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం తారా ప్రభుత్వ పి.జి. కళాశాల, సంగారెడ్డిలో ఆచార్యులుగా పనిచేస్తున్నారు.

నాళేశ్వరం వృత్తిరీత్యా ఉపన్యాసకుడు గానీ ప్రవృత్తిరీత్యా ప్రముఖ కవి, విమర్శకుడు. కాలమిస్టుగాను శ్రమించారు. ఆయన కవిత్వం వివిధ భాషల్లోకి అనువాదమైంది. శంకరం గారి ప్రసిద్ధ కవితా సంపుటం 'దూదిమేడ', 'కపాస్ కీ అటారి' పేరుతో హిందీలోకి అనువాదమైంది. కవిత్వంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన శైలి కలవాడు. ఆయన కవిత్వానికి ఫ్రీవర్స్ ఫ్రంట్ అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ కవితా పురస్కారం, ధర్మనిధి పురస్కారం, సినారె అవార్డు, ఉమ్మడి శెట్టి అవార్డు వంటి అవార్డులు లభించాయి. నాళేశ్వరం కవిత్వంపై ఎం.ఫిల్ కూడా చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించింది. శంకరం 'చలం భావన'కు కన్వీనర్. పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని పరిశోధనాత్మక, విమర్శనాత్మక పత్రాలు సమర్పించారు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం పాఠ్య ప్రణాళికా సంఘం సభ్యునిగా, పి.హెచ్.డి. విద్యార్థులకు సూపర్ వైజర్‌గా కొనసాగారు. ప్రస్తుతం తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు.


చంద్రునికో నూలు పోగులా మీ నిరంతర సాహిత్య సృజనకి దర్పణంగా ఎం.వి. నరేంద్ర స్వామి స్మారక A.B.H. అవార్డు - 2019ను అందజేస్తున్నాము.

తేది : 11-08-2019

వేదిక : ఇంజనీర్ ఇన్ ఛీఫ్ కార్యాలయం, హైద్రాబాద్.

అభినందనలతో...

మేక రవీంద్ర
వ్యవస్థాపకులు
తెలుగు సాహిత్య వైభవం
హైద్రాబాద్



సాహితీ గౌతమి-కరీంనగర్

సుదర్శనం హన్మాండ్లు స్మారక

# సాహితీ పురస్కారం

తెలుగు భాషోపాధ్యాయులుగా మూడు దశాబ్దాలు కృషి చేసి
ఛాత్రవరేణ్యులను తీర్చిదిద్దిన సాహితీమూర్తి, ఆధ్యాత్మిక వేత్త
శ్రీ సుదర్శనం హన్మాండ్లు (ఆంజనేయాచారి) గారి
పంచమ స్మారక సాహితీ పురస్కారమును
2020 సం॥కి గాను
నిత్య చైతన్యశీలి, అభ్యుదయ కవి,
నిరంతర సాహితీసేవా దురంధరుడు
శ్రీ నాళేశ్వరం శంకరం గారికి
సమర్పించడమైనది।

సుదర్శనం హన్మాండ్లు స్మారక సాహితీ పురస్కారం - 2020

| | | |
|---|---|---|
| సుదర్శనం వేణుశ్రీ | డా॥ గండ్ర లక్ష్మణ రావు | గాజుల రవీందర్ |
| పురస్కార కమిటీ కన్వీనర్ | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |



# పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్

కరీంనగర్, తెలంగాణ

## పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం - 2022

### అక్షర శ్రామికుడు శ్రీ నాళేశ్వరం శంకరం

అక్షరాలు ఆయన చేతిలో వెలిగే నక్షత్రాలు, ఆయన వాక్ బీజాలలో పుట్టే నెన్నో సంస్కార వృక్షాలు
ఆయన చేతుల్లో తీర్చి దిద్దబడే నెందరో భావి భారత పౌరులు, అడుగడుగునా పేదరికం అడ్డుపడినా
తండ్రిపోరుతో కుల వృత్తి తనను వెంబడించినా, ఆగలేదు ఆయన విద్యాభ్యాసాకాంక్ష
చిరుప్రాయంలో జోలె పట్టినా.....బీడిదారం చుట్టినా... పిడకలు చరిచినా...పశువులను మేపినా
పుస్తకానికి వెన్నుచూపక, కవిత్వానికి పదును పెట్టిన జంగమ దేవర
చిరు సంపాదనతో సాధించెను ఎమ్మే పట్టా, 'చలం కథానిక స్త్రీ చిత్రణ' అనే అంశంపై చేసెను ఎంఫిల్
చలం సాహిత్య చిత్రణ పై పొందెను పిహెచ్ డి, పట్టుదలతో పట్టాలు పట్టుకున్న ధీరో దాత్తుడు
ఉపన్యాసకులుగా పదవి విరమణ చేసి, ఇంతింతై వటుడింతై అన్న చందాన్న ఎదిగిన సాహితీ దిగ్గజం
మట్టి కవిత్వాన్ని ప్రతి అణువులోనూ నింపుకున్న మహోన్నత వ్యక్తిత్వం
కవిగా ,కాలమిస్ట్ గా ,విమర్శకుడిగా, కవితా సేద్యం చేసే అక్షర శ్రామికుడు
వలస (కథ ) చలం కథలు స్త్రీ చిత్రణ సిద్ధాంత గ్రంథం
చేలోకి పురుగులొస్తున్నాయి, మావూరి మానవతార, దళిత దుఃఖం నదిలోకి, ఒంటరి సామాజికుడు, కరెన్సీ
ఖడ్గం, చెరుకుబండి, మనీమృగం, రేపటి అమ్మ నాన్నల బాల్యం లాంటి కవితలతో అలరించిన సాహితీ విలుకాడు
ఇందూరు భారతి ప్రజాసాహిత్య సంస్థ, తెలంగాణ రచయితల వేదికలకు అధ్యక్షులుగా
"సోయి" మెమ్ "పలు పత్రికల సంపాదకులుగా
స్పాట్ సిగ్నేచర్స్ తెలుగు ఉపన్యాసకుల కవిత్వం ,శీలం వీర్రాజు కలం చిత్రాలకు
సంపాదకత్వం వహించిన అక్షర-శిల్పి, ఆయన గళం మోగించే సాహితీ భేరి
రాసిన కవితలు తక్కువే అయినా, ప్రతి అక్షరమూ వెలుగులు పంచే చంద్రికలే
దూది మేడ ఆయన కవితా సంకలనం
పురిటి గడ్డ నాళేశ్వరం, ఆయన తాగింది గోదావరి జలం
కడుపున నింపుకున్నది మట్టి గేయం, యువత కాయన జీవితమే ఆదర్శప్రాయం
అను నిత్యం మొలకెత్తే మొగ్గలు సూర్యునికి సుప్రభాత గీతికలు పలుక గలవు
అక్షరాలకు ఆయుధాలు కావాలి, రూపాయికంటే చిన్నదే అయినా
దేశం కంటే మా అమ్మ పెద్దదే, మనదేశంలోని ప్రతి ఊరు పత్తిచేనే
ప్రతి గుడిసే పత్తి మొగ్గే అన్న కవి, తెలంగాణ అస్తిత్వపు కేతనం
అక్షరాలతో తెలుగు తల్లి ఒడి నింపిన అధ్యాపక కుసుమం



పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకుంటున్న
కవి, రచయిత శ్రీయుతులు నాళేశ్వరం శంకరం గారికి
అభినందనలతో... శుభాకాంక్షలతో...

తేది : 13 సెప్టెంబర్, 2022
రవీంద్ర భారతి, హైదరాబాద్

ABN
ఆంధ్రజ్యోతి

# శంకరానికి పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారం



పురస్కారగ్రహీతలను సత్కరిస్తున్న అతిథులు

రవీంద్రభారతి, సెప్టెంబర్ 13(ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్‌లో భూమిపుత్రుడు పొన్న సత్తయ్య 12వ వర్ధంతి సభ నిర్వహించారు. పొన్న సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సాహిత్య కళారంగాల్లో విశేష కృషి చేసి ప్రముఖ కవి నాళేశ్వరం శంకరం, ఒగ్గు కళాకారుడు ఒగ్గు ధర్మయ్యలకు పొన్న సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. ముఖ్య అతిథులు తెలంగాణ హైకోర్టు జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం పురస్కారగ్రహీతలను సత్కరించి రూ.25వేల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో దిలీప్‌రెడ్డి, మల్లమ్మ, పొన్నం అశోక్, రవిచంద్ర, ప్రభాకర్, శ్రీలక్ష్మి, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

Date: 14/09/2022, Edition: Hyderabad, Page: 7
Source : https://epaper.andhrajyothy.com

# సాహిత్యానికి కందెనలాంటిది కందనూలు

- ఈ ప్రాంతం కవులు, కళాకారులకు నిలయం
- ఉద్యమ గడ్డగా గుర్తింపు పొందిన జిల్లా
- సబ్బండ వర్ణాల కృషితోనే స్వరాష్ట్ర సాధన
- జీవిత సాఫల్యాల పురస్కారాల ప్రదానం అభినందనీయం
- వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి



అవార్డు గ్రహీతలను శాలువాతో సత్కరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే మర్రి, ప్రముఖులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 20 : కందనూలు ప్రాంతం సాహిత్యానికి కందెనలాంటిదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర గణనీయమైందని గుర్తు చేశారు. కవులు, కళాకారులు, మేధావులు, సబ్బండ వర్ణాల కృషితోనే స్వరాష్ట్రం సిద్ధించిందని ఆయనన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎస్ఆర్ పాఠశాలలో చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు 2021-22 జీవన సాఫల్య పురస్కార ప్రదానోత్సవ సభకు సీఎస్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు భాస్కర్‌రావు అధ్యక్షత వహించగా.. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, ప్రజాకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్నతో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ప్రాంతం కవులు, కళాకారులు, ఉద్యమాలకు నిలయమన్నారు. సామాజిక రంగంలో విశేష కృషి చేసిన సామాజికవేత్త దుశర్ల సత్యనారాయణ అన్నారు. ఆయనకు సాహిత్య రంగంలో గొప్ప కవి నాళేశ్వరం చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవన సాఫ్య పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. సత్యనారాయణ జలసాధన సమితి తరుపున ఫ్లోరోసిస్ నిర్మూలనకు విశేష కృషి చేశారని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు రాష్ట్రంలో సాగునీటి కోసం ఉద్యమాలు నడిచాయని తెలిపారు. ఎంజీకేఎల్ఐ సాగునీటి రాకతో వలస వెళ్లిన బతుకులన్నీ తిరిగి వచ్చాయన్నారు. సాగునీటితో సస్యశ్యామలం కావడంతో రాష్ట్రంలోని కవులతో జలకవితోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. వానకాలంలో నీళ్లు దొరకని ఉమ్మడి జిల్లాలో మండు వేసవిలో సైతం చెరువులు అలుగులు పారించి చూపించామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో అత్యధిక పంటల ఉత్పత్తి తెలంగాణలో ఉందన్నారు. ధాన్యం కొనమని చేతులెత్తేసే పరిస్థితి కేంద్రానికి వచ్చిందంటే నీటి ప్రవాహం పాత్ర మన జీవనంలో ఎంతుందో తెలుసుకోవచ్చన్నారు. అవార్డుల పరంపరను కొనసాగించాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజహితులకు, కవులకు, తల్లిదండ్రుల పేరు మీద అవార్డులు ఇవ్వడం సంతోషకరమన్నారు. పురస్కారం పొందిన కవులను ఆయన అభినందించారు. ఎమ్మెల్సీ గోరటి వెంకన్న మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌తో, సీఎస్ఆర్ స్కూల్‌తో, భాస్కర్‌రావుతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. లౌకిక ప్రజాస్వామ్య విలువలకు కలిసికట్టుగా మతోన్మాదానికి వ్యతిరేకంగా పని చేయాలన్నారు. మానవీయ సమాజం కోసం కృషి చేయాలని కోరారు. అవార్డు గ్రహీతలైన దుశర్ల సత్యనారాయణ, నాళేశ్వరం శంకరాన్ని మంత్రి, ఎమ్మెల్యేతోపాటు తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీశంకర్ సత్కరించారు. మెమోంటో అందించి రూ.25 వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యదర్శి మదన్‌మోహన్, బాల్‌రాం, రాంచందర్‌రావు, టీఆర్ఎస్ రాష్ట్ర నేత జక్కా రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనా భాస్కర్‌గౌడ్, నిర్వాహకులు రమేశ్‌బాబు, సుబ్బయ్య, దినకర్, బాలీశ్వర్, మద్దిలేటి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.